నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 11 | శుక్రవారం, 11 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# లిక్కర్ కేసులో.. ఈడీ దూకుడు

## నిందితుల ఇళ్లు, ఆఫీసుల్లో దర్యాప్తు స్పీడప్

- ఏపీ లిక్కర్ స్కామ్‌లో సంచలనం
- రాజ్ కేసిరెడ్డి సహా ఆరుగురు నిందితులకు షాక్
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మెరుపుదాడులు
- ఏకకాలంలో 10 బృందాలతో సోదాలు
- మనీ లాండరింగ్ రూట్స్ గుర్తించినట్లు ప్రచారం

7

హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని దర్యాప్తు చేస్తున్న కేంద్ర సంస్థ..తాజాగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డితో పాటు, ఆయనకు అత్యంత సన్నిహితులుగా భావిస్తున్న మరో అరుగురు వ్యక్తుల ఇళ్లు, వ్యాపార కార్యాలయాలే లక్ష్యంగా దాడులు జరిగాయి. గురువారం ఉదయం నుంచే ఈడీకి చెందిన ప్రత్యేక బృందాలు హైదరాబాద్ నగరంలోని విలాసవంత మైన నివాసాలు, కార్పొరేట్ ఆఫీసుల్లో సోదాలు జరుపుతున్నాయి.



# ఓటర్ల సవరణపై.. దుష్ప్రచారం!

## తప్పుదోవ పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- నకిలీ ఓట్లను తొలగించేందుకే ఈ ప్రక్రియ
- అర్హుల ఓట్లను తొలగించబోరు
- తప్పుడు ప్రచారంపై బీజేపీ స్టేట్ చీఫ్ ఆగ్రహం
- ప్రక్షాళన తప్పదన్న రాంచందర్‌రావు

6

రాష్ట్రంలో ఈనెల 25వ తేదీ నుండి జరిగే ఎస్ఐఆర్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం మాత్ పల్లిలోని ఓ రిసార్ట్ లో గురువారం జరిగిన సిద్దిపేట జిల్లా బీజేపీ శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. 10 సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన ఎస్ఐఆర్‌ను కుట్ర అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఓటర్ల ప్రక్షాళన అనేది ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ప్రక్రియ అన్నారు. చనిపోయిన, స్థలం మారిన, దొంగ ఓట్ల ప్రక్షాళన కోసం ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు బీజేపీ మద్దతిచ్చిందన్నారు.కానీ బీజేపీపై ఇప్పుడు ప్రతిపక్షాలు బురదజల్లే పనిచేస్తున్నారన్నారు. కేరళ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ జరిగిందని, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో జరగబోతుందన్నారు.

# ఇవాళ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఇవాళ ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఉదయం 11.30 గంటలకు ఫలితాలను ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఫలితాల కోసం అధికార వెబ్ సైట్ లాగిన్ కావాలని సూచించింది.

# భావితరాల భవిష్యత్ కోసమే ఫ్యూచర్ సిటీ



**రంగారెడ్డి వాస్తవ తెలంగాణ** "కులీ కుతుబ్ షా, నిజాం నవాబులు హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో ప్రపంచ పటంలో గొప్ప గుర్తింపు సాధించింది. భవిష్యత్‌లో ఫ్యూచర్ సిటీ భావితరాలకు భవిష్యత్‌ను ఇవ్వనుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 200 ఏండ్ల కింద సికింద్రాబాద్‌ను విస్తరించడంతో ఇప్పుడు జంట నగరాలుగా విరాజిల్లుతున్నాయని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో భారత్ ఫ్యూచర్ సిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రధాన కార్యాలయంలో ఆసీనులైన సీఎం పలు ఫైల్స్‌పై సంతకం చేశారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి మరికొన్ని గ్రామాల్ని తెస్తూ సభా వేదికపైనే సంతకం చేశారు. అలాగే మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి ఎంపికైన కన్సల్టెన్సీ ప్రతినిధులకు లెటర్ ఆఫ్ అవార్డును అందచేశారు. అనంతరం జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ సైబరాబాద్ సాంకేతిక విప్లవమనీ, రాష్ట్ర ఆదాయంలో 60 శాతాన్ని అందిస్తూ తెలంగాణ ముఖచిత్రాన్నే మార్చిందన్నారు. సైబరాబాద్‌లో ఎకరం భూమి రూ.200 కోట్ల పైగా ధర పలుకుతుందంటే బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములకు విలువ ఎక్కువని తెలుస్తుందన్నారు. 1908లో తూఫాన్ వచ్చి వేలాది మంది మరణిస్తే చలించిపోయిన నిజాం సర్కార్ గండిపేట, హిమయత్ సాగర్‌తో పాటు మూసా, ఈసా నదుల ప్రవాహం నగరాన్ని ముంచేయకుండా మూసీనదిని నిర్మించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సైబరాబాద్ నగరాన్ని నిర్మించి ప్రపంచానికి తలమానికం చేశారన్నారు. ఆ రోజుల్లో ఐటీ, పార్మా కంపెనీలు మాకొద్దని చెప్పిన వారున్నారనీ, ఆనాటి ముఖ్యమంత్రులు రాష్ట్రంలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, మైక్రోసాఫ్ట్, గూగుల్, హైటెక్ సిటీ, ఐటీ కంపెనీలను తేకపోయి ఉంటే 10 లక్ష మంది తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించేవారు కాదన్నారు. (మిగతా 2లో..)



# రాహుల్ గాంధీ.. నిరీక్షణ!

భారతదేశానికి తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ 1947 ఆగస్టు 15 నుంచి 1964 మే 27న ఆయన మరణించే వరకు దాదాపు 17 సంవత్సరాల పాటు (16 సంవత్సరాల 286 రోజులు) సుదీర్ఘకాలం పాటు పాలించారు. దేశాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లడానికి పునాది వేశారు. నెహ్రూ హయాంలోనే బాక్రానంగల్ ప్రాజెక్ట్, దామోదర్ వ్యాలీ వంటి భారీ ప్రాజెక్టులు, ఐఐటీలు, ఐఐఎం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. సోవియట్ యూనియన్ తరహాలో భారతదేశంలో ఆర్థిక ప్రణాళికా విధానాన్ని ప్రవేశపెట్టారు. అయితే.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా, రాజీవ్, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి వారు ప్రధానులుగా ఎన్నికై తమదైన మార్క్ చూపించారు. కానీ.. గాంధీ కుటుంబానికి చెందిన రాహుల్ 2004 నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తున్నా.. ప్రధాని కావాలనే కల మాత్రం నెరవేరడం లేదు. అయితే.. ఈసారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అయినా రాహుల్ కల నెరవేరుతుందా? ఆయన నిరీక్షణ ఫలిస్తుందా? అనే చర్చ పొలిటికల్ సర్కిళ్లలో జోరుగా సాగుతోంది.

భారత జాతీయ రాజకీయాల్లో అధికార పీఠాన్ని దక్కించుకోవాలనే కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ నిరీక్షణకు తెరపడాలంటే, ఆ పార్టీకి దక్షిణాది రాష్ట్రాలే కీలకం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు గుర్రమెక్కి, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి రేసులో నిలబడాలన్నా.. లేదా కనీసం గట్టి పోటీ ఇవ్వాలన్నా.. ప్రస్తుతం హస్తం పార్టీ అధికారంలో ఉన్న రెండు బలమైన దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో అధికారాన్ని నిలబెట్టుకోవడం అత్యంత కీలకం. అందుకే కర్ణాటక సీఎంగా బాధ్యతలు తీసుకున్న డీకే శివకుమార్ తన వ్యూహకర్త సునీల్ కనుగోలును అధికారిక సలహాదారుగా నియమించుకోగా, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం కనుగోలు వ్యూహాల ఆధారంగానే అడుగులు వేస్తున్నారు. రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్, పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలుతో కూడిన ఈ దక్షిణాది త్రయంపైనే ఇప్పుడు కాంగ్రెస్ జాతీయ భవిష్యత్తు ఆధారపడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని పొలిటికల్ అనలిస్టులు అంటున్నారు.




- ఆ ముగ్గురు మ్యాజిక్ చేయాల్సిందే
- రేవంత్, డీకే, కనుగోలు ముందు బిగ్ టాస్క్
- హస్తం పార్టీ అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలు కీలకం
- డీకే, రేవంత్ మీద మోయలేనంత భారం
- అధికారంలోకి రావడానికి గ్యారెంటీల ప్లాన్
- అమలు చేయడంలో శ్రద్ధచూపని తెలంగాణ సర్కారు
- కాంగ్రెస్ ప్రభుత్వాలు యాంటీ ఇంకంబెన్సీ అధిగమించేనా
- వ్యూహకర్త సునీల్ స్ట్రాటజీస్ వర్కవుట్ అయ్యేనా?
- కాంగ్రెస్ పార్టీ ముందు పెను సవాళ్లు

3



# భావితరాల భవిష్యత్ కోసమే ఫ్యూచర్ సిటీ

**పెద్ద రాక్షసులు.. పిల్ల రాక్షసులు**

ఫ్యూచర్ సిటీ నగరాన్ని అడ్డుకుంటామని పెద్ద రాక్షసులు, పిల్ల రాక్షసులు ప్రగల్బాలు పలుకుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా వేదిక నుంచి తాము అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేయాలో.. నిర్మించాలో యువతరం చెప్పాలని కోరారు. ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటే.. భవిష్యత్ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా లేకుండా వారిని ప్రజలు బండకేసి కొడతారన్నారు.


**చెరువుల్లో ఉండాల్సిన నీరు రోడ్లపైకి..**

హైదరాబాద్ నగరంలో మంగళవారం రెండు గంటల పాటు వర్షం కురిస్తే.. ఎక్కడికక్కడ స్తంభించి పోయిందని సీఎం అన్నారు. కిలోమీటర్ ప్రయాణానికి గంటల సమయం పట్టిందన్నారు. దీనికి ఎవరు కారణమో ప్రతిపక్షలు చెప్పాలన్నారు. పందేండ్ల కాలంలో ఎక్కడిక్కడ చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాపెట్టి నిర్మాణాలు చేపట్టడంతో చెరువుల్లో ఉండాల్సిన నీరు రోడ్ల మీదికి వస్తున్నదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల నుంచి నగరాన్ని రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటికే నల్ల చెరువు, సున్నం చెరువు, బతుకమ్మ కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడామన్నారు. ఎంతో చరిత్ర కలిగిన బతుకమ్మ కుంటను ఎడ్ల సుధాకర్‌రెడ్డి కబ్జాపెట్టారనీ, ఆయన నుంచి ఆ కుంటను కాపాడాల్సిన కేసీఆర్ పూలు చల్లించుకుని బతుకమ్మ కుంటను అప్పగించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుంటను పునరుద్ధరించందన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో ప్రభుత్వ స్కూల్స్, పార్లమెంట్, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి ఉందన్నారు. ముంబయి, చెన్నైలో వర్షాలు వస్తే పడవల్లో ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో రావొద్దన్న ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

**ఫ్యూచర్ సిటీ వేదికగా అభివృద్ధి కార్యాచరణ**

భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాలయ నిర్మాణాన్ని కేవలం 150 రోజుల్లో పూర్తిచేశామన్నారు. ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. అధికారులు పని పట్ల అంకిత భావాన్ని నిరుపించారనీ, ఇదే స్పీడ్‌తో భవిష్యత్‌లో ఫ్యూచర్ సిటీ వేదికగా అభివృద్ధి కార్యాచరణ ఉంటుందన్నారు. 2034లో తెలంగాణ ఎకానమీ వన్ ట్రిలియర్‌ను రీచ్ అయ్యేందుకు ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సింగపూర్, అమెరికాతో ఫ్యూచర్ సిటీ పోటీపడుతుందన్నారు. ఇదే కేంద్రంగా అంతర్జాతీయ వ్యవహారాలు కొనసాగిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు ఈ ప్రాంతానికి వచ్చాయని, ఈ ఏడాది డిసెంబర్‌లో కూడా మరోసారి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. సమయం ఉన్నప్పుడు ఫ్యూచర్ సిటీ కార్యాలయానికి వస్తానని, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు.. వారంలో రెండు రోజులు ఇక్కడికి వస్తారని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో కొన్ని గ్రామాలను కలపాలని వచ్చిన దరఖాస్తులను స్వీకరించామని, సూచన ప్రాయంగా కొన్ని గ్రామాలను కలిపామని, మిగిలిన గ్రామాలపై ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఈటల రాజేందర్ కి వినతి పత్రం అందించినా నూతన కీసర రామలింగేశ్వర కాలనీ వాసులు..


SRI RAMALINGESWARA COLONY WELFARE ASSOCIATION
(Regd. No. 1300/2025, Sy. No. 210)



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర డివిజన్ లోని శ్రీ రామలింగేశ్వర కాలనీ ( సర్వేనెంబర్ 210 ) వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి శ్రీరామలింగేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం సభ్యులు ఈటెల రాజేందర్ ని కలిసి కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిందిగా వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నూతన కీసర రామలింగేశ్వర కాలనీ కమిటీ అధ్యక్షులు గా పి ఆంజనేయులు ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి టి మోహన్ బాబు, ఆర్థిక కార్యదర్శి మోహన్ రెడ్డి, డాక్టర్ ఋషి, గణేష్ చారి,రమేష్, బాలరాజు, లక్ష్మారెడ్డి బిజెపి నాయకులు నల్ల వెంకటరెడ్డి, సత్యనారాయణ, మహేశ్వర్ ముదిరాజ్, పిన్నింటి లక్ష్మారెడ్డి మొదలగు నాయకులు పాల్గొన్నారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇవ్వడం జరిగింది.

## పోలీస్ కమిషనర్ సుమతి నీ మర్యాద పూర్వకంగా కలిసినా వేణుగోపాల్..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా గురువారం నాగారం ఉ రాంపల్లి, అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ పోలీస్ కమిషనర్ సుమతి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ లో శాంతి భద్రత ల విషయం లో సహకరించాలని , మహిళల భద్రతల కై ఎల్లవేళ సహకరించాలని నాగారం రాంపల్లి అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ పోలీస్ కమిషనర్ సుమతి కి విన్నవించారు.

# ఆర్జీకే చిరు వ్యాపారులకు అండగా ఉంటాం: కొలాన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో గత 18 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపులను తొలగించవద్దని కోరుతూ ఆర్జీకే నాయకులు, వ్యాపారులు గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలాన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, ఆర్జీకే సముదాయంలో సుమారు 1,779 కుటుంబాలు,దాదాపు 7 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ స్థానికంగా షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద లబ్ధిదారుల కుటుంబాలు చిన్నచిన్న (డబ్బులు) షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు.అయితే ఇటీవల జీసీఎంసీ అధికారులు షాపులను తొలగించాలని హెచ్చరించడం వల్ల వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షాపులను తొలగించవద్దని, తమ జీవనాధారాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన కొలాన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల షాపులను తొలగించడం సరికాదన్నారు. గతంలో హౌసింగ్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి షాపులను తొలగించకుండా ప్రహరీ గోడ నిర్మించేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆర్జీకేలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కబ్జాదారులు కాదని, స్థానిక లబ్ధిదారులేనని పేర్కొన్నారు. అసలైన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, నిరుపేద చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఒకవేళ షాపుల తొలగింపునకు ప్రయత్నిస్తే సహించేది లేదని, చిరు వ్యాపారుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గణేష్, ఆర్జీకే నాయకులు లక్ష్మణ్ రావ్, యువరాజ్, శ్రీనివాస్ రెడ్డి, చిరు వ్యాపారులు వెంకటేష్, నాగభూషణం, మహేష్, శ్రీనివాస్,కోటేశ్వరరావు, జయమ్మ,శ్రీశైలం,చంద్రశేఖర్, వీవీఆర్, సత్యనారాయణ, అప్పారావు,మొయిన్, తదితరులు పాల్గొన్నారు.




# మోదీ పాలన విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా, వికసిత్ భారత్ లక్ష్యం గా అడుగులు- శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయ, మీడియా మిత్రులతో సమావేశం నిర్వహించారు.12 సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం ధ్యేయంగా, వికసిత్ భారత్ లక్ష్యం గా అడుగులు.ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలతో, సంస్కరణలతో, అభివృద్ధి పనులతో, వ్యాపార, విద్య, ఉపాధి , వ్యవసాయ ఇలా అన్ని రంగాలకు ,అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది, ప్రధాని నరేంద్ర మోదీ గారిదని కొనియాడిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ప్రధాని మోదీ సుసంపన్న పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ బి.ఎల్. వై హోమ్స్ వద్ద నిర్వహించిన పాత్రికేయ మరియు మీడియా మిత్రులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం – అభివృద్ధి – ప్రజా సంక్షేమం ధ్యేయంగా 4,399 రోజులు, 1,05,576 గంటలు వికసిత్ భారత్ వైపు లక్ష్యం గా పనిచేశారన్నారు, తెలంగాణ నుండి 2014 నుండి టాక్స్ ల రూపంలో 1,18 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వానికి వెళ్లగా 1 కోట్లు 80 శాతం తిరిగి తెలంగాణ రాష్ట్ర నీ గ్రాంట్లు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు, కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ రూపంలో వడ్డీ లేకుండా ఇప్పటివరకు 9502 కోట్లు, తెలంగాణ రైతులకు పసుపు బోర్డు, రైల్వే బడ్జెట్ 258 కోట్లు ఉంటే ఇప్పుడు 5336 కోట్లు కేటాయించారని , అమృత్ స్టేషన్లు గా 40 రైల్వే స్టేషన్ లు అభివృద్ధి, 1719 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 38,927 కోట్లతో అభివృద్ధి, 62000 వేల కోట్లతో పలు అభివృధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినవే అని గుర్తు చేశారు ,ఇవి కాక దేశ వ్యాప్తంగా పీఎం కిసాన్ ద్వారా 11 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో రూ.4.3 లక్షల కోట్లకు పైగా నేరుగా జమ చేశారన్నారు,ఆహార ధాన్యాల ఉత్పత్తి 71 శాతం పెరిగి 12,000 లక్షల మెట్రిక్ టన్నులు పెరిగింది, పాల ఉత్పత్తి 146 మిలియన్ టన్నుల నుంచి 247 మిలియన్ టన్నులకు పెరుగుదల, కోవిడ్ సమయంలో 99 దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ, జీ–20 సదస్సును విజయవంతంగా నిర్వహణ,గత 12 ఏళ్లలో రూ.70 లక్షల కోట్లకు పైగా విదేశీ పెట్టుబడులు తెచ్చిన ఘనత మోదీ గారిది, సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ భద్రతపై రాజీపడని పోరాటం, స్వచ్ఛ భారత్ తో శుభ్రత, ఫిట్ ఇండియా తో ఆరోగ్యం పై అవగాహన ,వోకల్ ఫర్ లోకల్, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, 4 లక్షల కిలోమీటర్లు గ్రామీణ రహదారుల నిర్మాణం, జాతీయ రహదారులు 91 వేల. నుండి 1.46 లక్షల కిలోమీటర్లకు పెరిగిందని, రోజుకు 34 కిలోమీటర్ల రహదారులు నిర్మాణం,చీనాబ్ బ్రిడ్జ్, అటల్ టన్నెల్, పంబన్ బ్రిడ్జ్ వంటి అద్భుత ప్రాజెక్టులు, 164 కి పై వందే భారత్ రైళ్లు ,విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 164కు పెరుగుదల,స్టార్టప్ ఇండియా ద్వారా 2.06 లక్షల స్టార్టప్స్, 120 యూనికార్న్ యూపీఐ, డిజిటల్ లావాదేవీలు 12,000 రెట్లు పెరుగుదల,మౌలిక సదుపాయాల వ్యయం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.12.2 లక్షల కోట్లకు, ఈ 12 ఏళ్లలో దేశం మారింది. ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. రైతు, పేద, మహిళ, యువత జీవితాల్లో మార్పు వచ్చింది, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తో, సంస్కరణలతో, అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది, మోదీ ది,.తెలంగాణలో కూడా అదే అభివృద్ధి వేగం రావాలంటే డబుల్ ఇంజిన్ రావాలన్నారు, 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానన్నారు,ఈ కార్యక్రమంలో బల్దా అశోక్, రవీందర్ రావు, ప్రభాకర్ యాదవ్ రాఘవేంద్రరావు,బుచ్చిరెడ్డి, అనిల్ గౌడ్, అజిత్ కుమార్, మహేష్ యాదవ్, జితేందర్, పద్మ, సింధు రెడ్డి ,కాంచన కృష్ణ, దుర్గాప్రసాద్, మొదలగు వారు పాల్గొన్నారు.





# రాహుల్.. నిరీక్షణ!



## ప్రధాని కల సాకారమయ్యేనా

- ఆ ముగ్గురు మ్యాజిక్ చేయాల్సిందే
- రేవంత్, డీకే, కనుగోలు ముందు బిగ్ టాస్క్
- హస్తం పార్టీ అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలు కీలకం
- డీకే, రేవంత్ మీద మోయలేనంత భారం
- అధికారంలోకి రావడానికి గ్యారెంటీల ప్లాన్
- అమలు చేయడంలో శ్రద్ధచూపని తెలంగాణ సర్కారు
- కాంగ్రెస్ ప్రభుత్వాలు యాంటీ ఇంకంబెన్సీ అధిగమించేనా
- వ్యూహకర్త సునీల్ స్ట్రాటజీస్ వర్కవుట్ అయ్యేనా?
- కాంగ్రెస్ పార్టీ ముందు పెను సవాళ్లు

భారత జాతీయ రాజకీయాల్లో అధికార పీఠాన్ని దక్కించుకోవాలనే కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ నిరీక్షణకు తెరపడాలంటే, ఆ పార్టీకి దక్షిణాది రాష్ట్రాలే కీలకం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు గుర్రమెక్కి, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి రేసులో నిలబడాలన్నా.. లేదా కనీసం గట్టి పోటీ ఇవ్వాలన్నా.. ప్రస్తుతం హస్తం పార్టీ అధికారంలో ఉన్న రెండు బలమైన దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో అధికారాన్ని నిలబెట్టుకోవడం అత్యంత కీలకం. అందుకే కర్ణాటక సీఎంగా బాధ్యతలు తీసుకున్న డీకే శివకుమార్ తన వ్యూహకర్త సునీల్ కనుగోలును అధికారిక సలహాదారుగా నియమించుకోగా, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం కనుగోలు వ్యూహాల ఆధారంగానే అడుగులు వేస్తున్నారు. రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్, పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలుతో కూడిన ఈ దక్షిణాది త్రయంపైనే ఇప్పుడు కాంగ్రెస్ జాతీయ భవిష్యత్తు ఆధారపడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని పొలిటికల్ అనలిస్టులు అంటున్నారు. వాస్తవ తెలంగాణ

### దేశ రాజకీయాల్లో విచిత్రమైన ట్రెండ్..

ప్రస్తుత దేశ రాజకీయాల్లో ఒక విచిత్రమైన, అత్యంత కఠినమైన ట్రెండ్ నడుస్తోంది. కేంద్రంలో లేదా రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలున్న చోట యాంటీఇంకంబెన్సీని అధిగమించి వరుసగా రెండోసారి, మూడోసారి అధికారంలోకి రావడం కనిపిస్తోంది.. కానీ, కాంగ్రెస్ లేదా ఇతర ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు మాత్రం ఆ ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక చేతులెత్తేస్తున్నాయి. ఒకసారి అధికారమిచ్చిన ప్రజలు, రెండోసారి వచ్చేసరికి తీవ్ర అసంతృప్తితో హస్తం పార్టీని గద్దె దింపుతున్న దాఖలాలు గత ఎన్నికల్లో స్పష్టంగా కనిపించాయి. పశ్చిమ బెంగాల్‌లో వరుసగా మూడు సార్లు తిరుగులేని మెజార్టీతో పాలించిన ఫైర్ బ్రాండ్ మమతా బెనర్జీ సైతం, చివరకు ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.

### సునీల్ కనుగోలు ముందు అతి పెద్ద సవాల్

ఈ 'యాంటీఇంకంబెన్సీ' సూత్రాన్ని బ్రేక్ చేయడమే ఇప్పుడు వ్యూహకర్త సునీల్ కనుగోలు ముందున్న అతిపెద్ద సవాలు. సాధారణంగా పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే తెలంగాణ, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సెమీఫైనల్స్‌లో గెలిస్తేనే జాతీయస్థాయిలో కాంగ్రెస్‌కు ఊపు వస్తుంది. గతంలో తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కనుగోలు ప్లాన్ చేసిన గ్యారంటీల వ్యూహం అద్భుతంగా పనిచేసింది. కానీ, అధికారాన్ని దక్కించుకోవడానికి 'గ్యారంటీలు' ఇచ్చినంత సులువుగా.. వాటిని అమలు చేస్తూ, ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుంటూ, ప్రజా వ్యతిరేకత రాకుండా ప్రభుత్వాన్ని రెండోసారి గెలిపించడం సాధ్యం కాదనేది పొలిటికల్ అనలిస్టులు చెబుతున్నా వాస్తవం.

### అతి పెద్ద టాస్క్ ఇదే..

ఈ హిమాలయాలంత టాస్క్‌ను అధిగమించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక 'ట్రబుల్ షూటర్' డీకే శివకుమార్.. సునీల్ కనుగోలుతో కలిసి సరికొత్త పొలిటికల్ మ్యాజిక్ చేయాల్సి ఉంది. కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడకుండా, పరిపాలనలో సమర్థతను చాటుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను యాక్టివ్‌గా ఉంచేలా కనుగోలు సరికొత్త డేటా నమూనాలను సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ముందే గుర్తించి, అవసరమైతే సిట్టింగులను మార్చడం ద్వారా 'ప్రో ఇంకంబెన్సీ' వాతావరణాన్ని సృష్టించేలా రేవంత్, డీకేలను కనుగోలు నడిపిస్తున్నారని పార్టీ వర్గాలనుంచి సమాచారం అందుతోంది.

### అంతా ఈ ముగ్గురి చేతుల్లోనే !

ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని పీఠంపై కూర్చోవాలనే ఆశలు సజీవంగా ఉండాలన్నా, కేంద్రంలో కాంగ్రెస్ బలమైన శక్తిగా నిలబడాలన్నా.. ఈ దక్షిణాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే దిక్సూచి. ఉత్తరాదిలో బీజేపీకి ఉన్న ఆధిక్యతను తట్టుకోవాలంటే, దక్షిణాదిలో కాంగ్రెస్ తన కోటలను పటిష్టంగా కాపాడుకోవాలి. ఇందులో ఏ ఒక్క రాష్ట్రం చేజారినా, అది జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నైతిక బలాన్ని దెబ్బతీస్తుంది. రాహుల్ గాంధీ లీడర్‌షిప్‌ను ప్రశ్నార్థకం చేస్తుంది. రేవంత్ రెడ్డి మాస్ లీడర్‌షిప్, డీకే శివకుమార్ చాణక్యం, సునీల్ కనుగోలు తెరవెనుక నడిపే టెక్నోక్రాట్ వ్యూహాలు ముక్కోణపు శక్తిగా మారి పని చేయాల్సి ఉంది. దేశంలో ఎవరూ సాధించలేని విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వాలపై వచ్చే సహజ సిద్ధమైన ప్రజా వ్యతిరేకతను తుడిచిపెట్టేలా వీరు ముగ్గురు కలిసి చేసే రాజకీయ ప్రయోగం సఫలమైతే.. అది కేవలం ఈ రెండు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, రాహుల్ గాంధీని ఢిల్లీ గద్దె వైపు నడిపించే ఒక బలమైన పునాదిగా మారుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### ప్రధానిగా.. నెహ్రూ, మోదీ రికార్డులు

భారతదేశానికి తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ 1947 ఆగస్టు 15 నుంచి 1964 మే 27న ఆయన మరణించే వరకు దాదాపు 17 సంవత్సరాల పాటు (16 సంవత్సరాల 286 రోజులు) సుదీర్ఘకాలం పాటు పాలించారు. దేశాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లడానికి పునాది వేశారు. నెహ్రూ హయాంలోనే బాక్రా నంగల్ ప్రాజెక్ట్, దామోదర్ వ్యాలీ వంటి భారీ ప్రాజెక్టులు, ఐఐటీలు, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. సోవియట్ యూనియన్ తరహాలో భారతదేశంలో ఆర్థిక ప్రణాళికా విధానాన్ని ప్రవేశపెట్టారు. 1951లో మొదటి పంచవర్ష ప్రణాళిక మొదలైంది. వ్యవసాయానికి, భారీ పరిశ్రమలకు సమాన ప్రాధాన్యతనిస్తూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అనుసరించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకికవాదాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఇక.. ఆ తర్వాత ప్రధానిగా నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించారు. మంగళవారం ఆయన భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న అత్యధిక కాలం ఎన్నికై ప్రధానిగా కొనసాగిన రికార్డును అధిగమించారు. 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ, వరుసగా మూడు సార్లు ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చి 4,399 రోజుల నిరంతర పదవీకాలాన్ని పూర్తి చేశారు. దీంతో నెహ్రూ 4,398 రోజుల రికార్డును మోదీ బ్రేక్ చేశారు.



# 3వ ఏషియన్ ఆత్యా-పత్యా చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు రామావత్ ప్రకాష్,నేనావత్ బిందు కు సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందనలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ; జూన్ 11**భూటాన్‌లో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన 3వ ఏషియన్ ఆత్యా-పత్యా చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకాలు సాధించిన రామావత్ ప్రకాష్, నేనావత్ బిందును సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచిన ఈ క్రీడాకారులు భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలుర విభాగంలో రామావత్ ప్రకాష్, బాలికల విభాగంలో నేనావత్ బిందు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకాలు సాధించడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన ఈ క్రీడాకారులు తెలంగాణలో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషమన్నారు. వారి విజయంతో క్రీడా వర్గాలు, విద్యార్థులు, తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు దినేష్ నాయక్‌తో పాటు అజయ్, హరీ, కిరణ్, ప్రవీణ్, తుకారం, సురేష్, విష్ణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# హేమాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి

**-నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి..**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం గురువారం రాంపల్లి దాయరా అంజిరెడ్డి పిలుపు మేరకు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో



పాటు హాజరైన నాయకులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాడి హనుమంతరెడ్డి, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోదుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, మాజీ సర్పంచులు వెలుపుల శ్రీనివాస్, గురుగుల ఆండాలు మల్లేశ్, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోక బాలస్వామి, కందాడి శివరాం రెడ్డి, చీర శేఖర్, పంగ సంతోష్ ,పొట్ట పరమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.

# చర్లపల్లి డివిజన్ -- లక్ష్మీ నగర్లో అభివృద్ధి - బాటలో బొంతు శ్రీదేవి యాదవ్





**.కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజ్ నిర్మాణ పనులను సుమారు 440 మీటర్ పొడవుతో, 330 దయా రూ.31 లక్షల వ్యయంతో పనులు ప్రారంభం అయినా సందర్భంగా కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి చే కొబ్బరి కాయ కొట్టించి , పనులు ప్రారంభం లో బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ డ్రైనేజ్ పనులు పూర్తయితే కాలనీవాసులకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత ఉపశమనం లభించనుంది.కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రంజిత్,సంతోష్ రెడ్డి,కొండల్ రెడ్డి,అశోక్, రామ్ రెడ్డి ,చంద్ర శేఖర్,జగన్, చంద్రం, విజయ్ కుమార్ ,కిరణ్ కాంగ్రెస్ నాయకులు ,ప్రభు గౌడ్,భాను చందర్,ఆనంద్ రాజ్ గౌడ్, మల్లేష్, గణేశ్ గౌడ్, ముత్యాలు, వెంకట్ గౌడ్,వెంకట్ రెడ్డి, నాసిర్,సదానందం, శ్యాం, లక్ష్మయ్య , సమ్మయ్య, క్రాంతి, పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా లోకొనుగోలు కేంద్రాల్లో ప్రతిపక్షాలు తమాషా చేస్తున్నాయని మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారుసంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావునర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూమంత్రి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష సమావేశంప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తవుతున్నా ప్రజలకు ఏ అభివృద్ధి చేశారో చెప్పాల్సింది పోయి, ప్రజల సమస్యలను ప్రస్తావిస్తున్న ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు ప్రజల పక్షాన మాట్లాడటం ప్రతిపక్షాల బాధ్యత అని దానిని తమాషాగా అభివర్ణించడం సరైంది కాదని పేర్కొన్నారుజిల్లా సమీక్ష సమావేశానికి వచ్చిన మంత్రి జిల్లా అభివృద్ధి స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాల్సింది పోయి రాష్ట్రవ్యాప్త అంశాలను ప్రస్తావించడం భావ్యం కాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలయాపన చేస్తోందనిఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని మండిపడ్డారు ఈసందర్భంగాజిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతిపత్రం సమర్పించారు.ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇప్పటివరకు చెల్లించలేదని రూ.3.45 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రైతు భరోసా పథకం రెండు ఎకరాల లోపు రైతులకు మాత్రమే సుమారు 80 శాతం మేర అమలైందని, రైతు భరోసా మరియు రైతు బీమా అమలు సక్రమంగా జరగడం లేదన్నారు.ఆరుట్ల పెద్దాపూర్ మునిదేవునిపల్లిచేర్యాల గ్రామాల్లో TGIIC పేరుతో భూములు సేకరించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిఇప్పుడు అదే భూములను స్వాధీనం చేసుకుంటోందని విమర్శించారు.

హనుమాన్‌నగర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లలో భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల కేటాయింపు చేపట్టాలని కోరారు.బొబ్బిలిగామఏటిగడ్డ సంఘం, మాలపాడు గ్రామాలకు మంజూరైన రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఽణఖీ నిధుల కింద రూ.5 కోట్లతో రెండు మున్సిపాలిటీలు, నాలుగు మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను కలెక్టర్‌కు సమర్పించారుమాజీ సర్పంచులకు సంబంధించిన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎమ్మెల్యే కోటా కింద 40 శాతం కేటాయింపులు అమలు చేయాలని కోరగాఅందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారురెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన సదాశివపేట ఎంపీపీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారునర్సింగ్ కాలేజీలో ఫర్నీచర్ ఏర్పాటు చేస్తే వెంటనే వినియోగంలోకి వస్తుందని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. NHAI రోడ్డు పనులను వేగవంతం చేయాలని సూచించారుసంగారెడ్డిసదాశివపేట రాజంపేట, పెద్దాపూర్ఆరుట్ల ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.2026-27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సంగారెడ్డిలో మినీ హజ్ హౌస్ పూర్తి పనులకు అదనపు నిధులు విడుదల చేసి అమృత్ పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు.కంది మండలంలో కొత్త వీ్రా భవనానికి గతంలో మంజూరైన రూ.2 కోట్ల నిధులు రద్దయిన నేపథ్యంలో ఎస్ డి ఎఫ్ ఽఖఫీ×ణజ వీ== గ్రాంట్ పనులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారుఇంద్రకరణ్ కంది ఆరుట్ల ఫసల్వాడి ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు కేటాయించాల్సిన 600 గజాల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారుఈ కార్యక్రమంలో

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం












**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహకారముతో కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగాలుఎన్సిసి మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ నిషేధము మరియు ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగంఅనే అంశముపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలపడం జరిగింది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగము మన జీవన విధానములో ఒక తప్పనిసరి భాగమైందని అయితే ప్లాస్టిక్ భూమిలో కరిగిపోయే పదార్థము కాదు కాబట్టి ప్లాస్టిక్ వస్తువులను సరియైన విధంగా పునరుత్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల గాలిభూమినీటి కాలుష్యం ఏర్పడి భూమిపై జంతుజీవ వృక్ష జాలానికి ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి మరియు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎన్. విజయలక్ష్మి తెలిపినారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ వస్తువులు కాగి తంతో తయారుచేసిన వస్తువులు వస్త్రము జనపనార వస్తువుల వంటి వాటిని వినియోగించడం అలవాటుగా చేసుకోవాలనిప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించకపోయినా మనం ఉపయోగించిన తర్వాత వాటిని పునరుత్పత్తిలో ఉపయోగించే విధంగా చూసుకోవాలని తెలిపినారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే క్యాన్సర్ మరియు ప్రమాదకరమైన వ్యాధులకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత విద్యార్థులు మరియు యువతదేనని తెలిపినారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఎటువంటి వస్తువులను ఉపయోగించాలో వాటికి సంబంధించి విద్యార్థులకు ప్రత్యక్షంగా వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంలో వివిధ రకాల కాలుష్యం ఏర్పడి పర్యావరణంలో అసమతౌల్యము ఏర్పడి భవిష్యత్తు తరాల మనుగడమే ప్రశ్నార్థకమైందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు కావున మనమందరం ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని కోరినారు. అనంతరం విద్యార్థులకు క్లాత్ తో తయారుచేసిన బ్యాగులను అందజేయడం జరిగింది. యువత సోషల్ మీడియా ద్వారా సమాజములో ప్రజలలో ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను ప్రచారము చేయాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత నేటి యువత పైననే ఆధారపడి ఉందని తెలిపినారు.ఈ కార్యక్రమములో జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శిరీష అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్టులు శ్రీమతి పద్మ సౌమ్య భవాని కార్యాలయ సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో "మానవ సంక్షేమం కోసం సాంకేతికత వినియోగం" పై అంతర్జాతీయ సదస్సు.

**యువత కు ప్రోత్సహం.**
**స్కూల్ విద్యార్థులకు అవగాహనా కల్పించటం.**
**స్పేస్ టెక్నాలజీ ప్రాముఖ్యతను తెలపటం.**
**నిత్యజీవితంలో టెక్నాలజీ పాత్ర.**
**ఆరోగ్య రంగంలో యాంటెన్నా వైర్‌లెస్ టెక్నాలజీ ప్రాముఖ్యత.**






**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్లోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్ -2026) రెండవ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భారతదేశంతో పాటు విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా దేశానికి చెందిన ప్రొఫెసర్ .ఫిల్ వెనిజియా, డా. సుధాకర్ కె. రావు, డా.సతీష్ శర్మ డా. జావాద్ సిద్ధికి , కెనడా, ప్రొ. దేసోమందేసిమ్ , తైవాన్ డా. సి.జె. రెడ్డి, ప్రొఫెసర్ ఫ్రాన్సెస్కో పి. ఆంద్రియుల్లీ, ప్రొఫెసర్ జవాద్ సిద్ధిఖీ, కెనడా, ప్రొఫెసర్ డిబాతోష్ గుహా, కోల్‌కత్తా పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ " ఐఈఈఈ మానవ సంక్షేమం కోసం సాంకేతికత వినియోగం"పై ప్రత్యేక ఆసక్తి కలిగించే యూవ విద్యార్థుల కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు "విద్యార్థులలో సమానత్వాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు విశాఖపట్నంలోని డా. వేదుల సమీర్ చక్రవర్తి, బీవీఆర్ఐటీ నర్సాపూర్కు చెందిన డా. జయశ్రీ దాస్ మరియు డా. సతీష్ రామా చౌదరి నాయకత్వం వహించారు. పాఠశాల విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, ఇంజినీరింగ్, ఆవిష్కరణలు మరియు సామాజిక బాధ్యతలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను రూపొందించారు. ఈ కార్యక్రమం ద్వారా అంతరిక్ష సాంకేతికత, ఉపగ్రహాల వినియోగం, , సైనిక మరియు రక్షణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, విద్యా, ఆరోగ్య రంగంలో ఆధునిక సాంకేతికతల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరో ప్రధాన ఆకర్షణగా ధ్రువ స్పేస్ సహకారంతో నిర్వహించిన క్యూబ్సాట్ లైవ్ ట్రాకింగ్ డెమోన్స్ట్రేషన్ నిలిచింది. ఉపగ్రహాలను ప్రత్యక్షంగా ట్రాక్ చేసే విధానాన్ని వీక్షించిన విద్యార్థులు శాటిలైట్ కమ్యూనికేషన్, అంతరిక్ష సాంకేతికతల మౌలిక అంశాలను తెలుసుకొని విశేష ఆసక్తి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సమావేశాలు, స్టూడెంట్ డిజైన్ కాంటెస్ట్ కార్యక్రమాలు, పీహెచ్డీ మరియు ఎం.టెక్ విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలు ఇంజనీరింగ్‌లో మహిళలు మరియు యువ నిపుణులు ఆధ్వర్యంలో నెట్వర్కింగ్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పురస్కారాలు మరియు సేవా అవార్డులు అందజేశారు. కార్యక్రమాల్లో భాగంగా ఎనిమిది ప్రత్యేక సాంకేతిక సెషన్లు మరియు నాలుగు ఆహ్వానిత ఉపన్యాసాలు నిర్వహించబడ్డాయి. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ నిపుణులు ఇంటెలిజెంట్ రిఫ్లెక్టింగ్ సర్ఫేసెస్ ఎనర్జీ హార్వెస్టింగ్, బయోమెడికల్ సెన్సింగ్ అండ్ ఇమేజింగ్, అధునాతన యాంటెన్నా వ్యవస్థలు, ఏరోస్పేస్ సాంకేతికతలు వంటి అత్యాధునిక పరిశోధన అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే మాట్లాడుతూ, వామ్స్ -2026 ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన పరిశోధకులు, పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్య, ఇంటర్న్షిప్స్ ,ఉద్యోగ అవకాశాలు తెలుసుకోవచ్చునని తెలిపారు. వామ్స్ -2026 జనరల్ చైర్ డా. బి.ఆర్. సంజీవ రెడ్డి మాట్లాడుతూ, ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ విద్యాసంస్థల పరిశోధకులు పాల్గొంటున్నారని, పేర్కొన్నారు..

కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, ప్రిన్సిపాల్,డా. సంజయ్ దూబే,బీవీఆర్ఐటీ, పాల్గొన్నారు.

# పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసిన నూతన కూకట్ పల్లి తహసిల్దార్ అశోక్ కుమార్



**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కూకట్ పల్లి తహసీల్దార్ గా అశోక్ కుమార్ నూతనంగా నియమితులైన శుభసందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ను వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేకంగా అభినదించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పిఏసి చైర్మన్ గాంధీ తహసీల్దార్ అశోక్ కుమార్ కు తెలియచేసారు. ఎల్లమ్మబండలో మహిళ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని మరియు మహిళ భవనం కొరకు స్థలం కేటాయించాలని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గతంలో వినతిపత్రం సమర్పించడం జరిగినది అని , దానికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ కు అందచేశారు. స్థలం అప్పగింత కార్యక్రమాన్ని వేగవంతం అయ్యేలా కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తహసీల్దార్ అశోక్ కుమార్ కు తెలియచేసారు. ప్రక్రియ త్వరితగతిన పూర్తి అయిన వెంటనే పెట్రోల్ బంక్ మరియు మహిళ భవనంలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కోటిమంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు అని,త్వరలోనే ఎల్లమ్మబండ లో మహిళ స్వయం సహాయక సంఘాల కోసం ఒక పెట్రోల్ బంకు ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని, మహిళలను పెట్రోల్ బంక్ ఓనర్లను చేస్తామని, మహిళా సోదరిమణులు సమావేశం నిర్వహించుకోవడానికి మహిళ భవనం ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని, మహిళ సాధికారికథకు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అగస్త్య పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ వెల్ విషర్ కాలనీలో నివసించే సువర్ణ(62) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను ఆదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. యాదగిరి, బాబూరావు, జనార్ధన్, కుమారస్వామి, నరేష్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# మెదక్ ఖి ల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ ఖిల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు . గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతిప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు..మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు..

# మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతం, మండల పరిధిలో చేపట్టాల్సిన సంస్థాగత కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. అదేవిధంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బండారు దత్తాత్రేయ సూచించినట్లు ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ ఆశీస్సులు పొందిన ఈర్ల రాజు ముదిరాజ్, పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి తెలిపారు.

## స్వర్గీయ వీరన్న సంతాప సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి బీజేపీ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ భర్త, బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ వీరన్న సంతాప సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించాను. పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు వీరన్న చేసిన కృషి ఎనలేనిది. వారి అకాల మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు. వీరన్న మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే , మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు కే సత్యనారాయణ సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేశ ప్రధానిగా మోడీ సరికొత్త చరిత్ర సృష్టించారు- సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పాలన పురస్కరించుకున్న సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



పాల్గొన్నారు.గడిచిన 12 ఏండ్లలో పేదల సంక్షేమమే పరమావధిగా మోదీ దేశంలో సుపరిపాలనను అందిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా సేవ చేసిన దేశ ప్రధానిగా మోదీ సరికొత్త చరిత్రను సృష్టించారు. అట్టడుగు వర్గాల సంక్షేమం (అంత్యోదయ) నుండి దేశ రక్షణ, డిజిటల్ విప్లవం, ఆర్థిక సంస్కరణల వరకు ప్రతి రంగంలోనూ భారత్‌ను అగ్రగామిగా నిలిపిన ఘనత మోదీ కి దక్కింది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతుంది. ఈ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , మాజీ ఎంపీ బీబీపాటిల్ , మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా మీడియా ఇంచార్జి శ్రీ విఠల్ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జగన్ , బీజేపీ వైస్ ప్రెసిడెంట్ మాణిక్ రావు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే , బీజేపీ సీనియర్ నాయకులు భాస్కర్ , తదితరులు ఉన్నారు.

## టీజీఐఐసీ స్పోర్ట్స్ మీట్ లో బ్యాట్మెంటెన్, క్యారమ్స్ ఆడిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ ఇండస్ట్రియల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వార్షిక స్పోర్ట్స్ మీట్ లో రెండో రోజు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ మీట్ లో రెండో రోజు అయిన గురువారం నాడు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉద్యోగులతో కలిసి ఇండోర్ గేమ్స్ లో పాల్గొన్నారు. బ్యాట్మెంటెన్,క్యారమ్స్ ఆడి ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఐ.ఎస్.బి, గచ్చిబౌలి లో బహుమతుల ప్రధానం చేస్తారు. బహుమతుల ప్రధానం తో పాటు టీజిఐఐసి ఉద్యోగులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, స్నేహాభావం పెంపొందెందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని నిర్మలా జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో టీజిఐఐసి ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణపై.. దుష్ప్రచారం!

## కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది

| నకిలీ ఓట్లను తొలగించేందుకే ఈ ప్రక్రియ | అర్హుల ఓట్లను తొలగించబోరు | తప్పుడు ప్రచారంపై బీజేపీ స్టేట్ చీఫ్ ఆగ్రహం | ప్రక్షాళన తప్పదన్న రాంచందర్‌రావు |
|---|---|---|---|

రాష్ట్రంలో ఈనెల 25వతేదీ నుండి జరిగే ఎస్ఐఆర్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం మాత్ పల్లి లోని ఓ రిసార్ట్ లో గురువారం జరిగిన సిద్దిపేట జిల్లా బీజేపీ శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. 10 సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన ఎస్ఐఆర్‌ను కుట్ర అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఓటర్ల ప్రక్షాళన అనేది ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ప్రక్రియ అన్నారు. చనిపోయిన, స్థలం మారిన, దొంగ ఓట్ల ప్రక్షాళన కొరకు ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు బీజేపీ మద్దతిచ్చిందన్నారు. కానీ బీజేపీపైనిప్పుడు ప్రతిపక్షాలు బురదజల్లే పనిచేస్తున్నారన్నారు. కేరళ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ జరిగిందని, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో జరగబోతుందన్నారు.

బీజేపీ గెలిస్తే ఈవీఎం వల్ల గెలిచిందని దుష్ప్రచారం చేస్తారని, మీరు గెలిచిన రాష్ట్రాల్లో ఈవీఎంలు లేవా అని రాంచందర్‌రావు ప్రశ్నించారు. ఎవరు ఎక్కడున్నారో అక్కడ ఓటు వేయడం కోసమే ఎస్ ఐ ఆర్ అని పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఒకటేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అదే జరుగుతుందని ఆరోపించారు. విద్యార్థులను, ఉద్యోగులను, రైతులను అన్ని రంగాలను మోసం చేసింది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయంగా పెరుగుతుందని, ప్రజలు నమ్ముతున్నారన్నారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ .. తెలంగాణలో ఈనెల 25 నుండి ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నామని, ఓటు లిస్ట్ ప్రక్షాళన కోసమే ఎస్ఐ ఆర్ అని, రాజకీయ కోణాలను పక్కనపెట్టి ఎస్ఐ ఆర్ పై అపోహలు తొలగించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రభుత్వం పారదర్శంగా ఉండాలన్నారు.

రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్



## తెలంగాణలోనే ఆదర్శ మార్కెట్‌గా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, మరియు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తి చేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్‌తో పాటు ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను



శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్ధవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు.మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు.మార్కెట్ ఆదాయం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో.. ఈడీ దూకుడు

## నిందితుల ఇళ్లలో దర్యాప్తు స్పీడప్

ఏపీ లిక్కర్ స్కామ్‌లో సంచలనం
రాజ్ కేసిరెడ్డి సహా ఆరుగురు నిందితులకు షాక్

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మెరుపుదాడులు
ఏకకాలంలో 10 బృందాలతో సోదాలు

**వాస్తవ తెలంగాణ** హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని దర్యాప్తు చేస్తున్న కేంద్ర సంస్థ.. తాజాగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డితో పాటు, ఆయనకు అత్యంత సన్నిహితులుగా భావిస్తున్న మరో ఆరుగురు కీలక వ్యక్తుల ఇళ్లు, వ్యాపార కార్యాలయాలే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం నుంచే ఈడీకి చెందిన ప్రత్యేక బృందాలు హైదరాబాద్ నగరంలోని విలాసవంతమైన నివాసాలు, కార్పొరేట్ ఆఫీసుల్లో సోదాలు జరుపుతున్నాయి. గతంలోనూ రాజ్ కేసిరెడ్డి ఇల్లు, కార్యాలయాలపై ఈడీ సుదీర్ఘంగా తనిఖీలు చేపట్టి, కీలక పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

### గతంలోనే విజయసాయిని విచారించిన ఈడీ

ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ డి. వాసుదేవ రెడ్డి నివాసం, కోకాపేటలోని ఆయన బంధువుల ఇళ్లు, ఈ సిండికేట్ లో మధ్యవర్తులుగా వ్యవహరించిన సందీప్, ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి వంటి మొత్తం ఆరుగురు నిందితుల ఇళ్లలో సోదాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో సుమారు ₹3,500 కోట్ల మేర లిక్కర్ కిక్‌బ్యాక్స్ వసూలు చేశారనే ఆరోపణలపై ఇప్పటికే ఈడీ ₹441 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ కేసులో గతంలో జరిగిన పరిణామాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. గత సోదాల అనంతరం రాజ్ కేసిరెడ్డితో ఉన్న ఆర్థిక లావాదేవీలు, కొన్ని బినామీ కంపెనీల వ్యవహారాలపై విజయసాయిరెడ్డిని ఈడీ అధికారులు నేరుగా పిలిపించి సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న సోదాలు ఆ విచారణకు కొనసాగింపుగానే భావిస్తున్నారు. విజయసాయిరెడ్డి ఇచ్చిన స్టేట్‌మెంట్లు, రాజ్ కేసిరెడ్డి ల్యాప్‌టాప్ నుంచి రికవర్ చేసిన అకౌంట్ బుక్స్ డేటాల మధ్య ఉన్న వ్యత్యాసాలను క్లియర్ చేసుకునేందుకే ఈడీ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. మద్యం సిండికేట్ నుంచి రాజకీయ నాయకులకు, వారి బంధువులకు అందిన ముడుపుల రూట్ మ్యాప్‌ను పూర్తిగా ఛేదించేందుకు ఈడీ ఈసారి పక్కా ప్లాన్‌తో వచ్చినట్లు సమాచారం.



### మనీలాండరింగ్ రూట్స్ గుర్తించినట్లు ప్రచారం

ఈ లిక్కర్ స్కామ్‌లో సమకూరిన అక్రమ సొమ్మును హైదరాబాద్ రియల్ ఎస్టేట్ , కొన్ని షెల్ కంపెనీలలోకి మళ్లించారనే ఆరోపణలపై నాడే లోతైన విచారణ జరిగింది. ఆ నిధులను రియల్ ఎస్టేట్, జ్యువెలరీ రంగాల్లోకి ఎలా మళ్లించారు? అనే కోణంలో కొత్త ఆధారాల కోసం ఈ తాజా సోదాలు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో మరికొన్ని కీలక పత్రాలు, బినామీ పెట్టుబడుల వివరాలు లభ్యమైనట్లు తెలుస్తుండగా, రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో ఈ లిక్కర్ స్కామ్ మరింత సెగ రేపడం ఖాయంగా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.



# వికసిత్ భారత్.. టార్గెట్ 2047

## సర్వతోముఖాభివృద్ధికి చర్యలు

- నీతి ఆయోగ్ సమావేశంలో కీలక చర్చలు
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు
- ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో భేటీ



ప్రధాని మోదీ అధ్యక్షతన, న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో నీతి ఆయోగ్ 11వ పాలక మండలి సమావేశం గురువారం ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రులు , లెఫ్టినెంట్ గవర్నర్లు సమావేశానికి హాజరయ్యారు. అభివృద్ధి వ్యూహాలు, రాష్ట్రాల ప్రాధాన్యతలు, వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం సమ్మిళిత వృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ సమావేశంలో వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి, పీఎం ధనధాన్య కృషి యోజన పై నీతి ఆయోగ్ ఒక ప్రజెంటేషన్ ఇవ్వనుంది. అలాగే ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్, స్కూలింగ్, స్కిల్లింగ్, హయ్యర్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ పై ప్రత్యేక చర్చ జరగనుంది. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ,, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ,హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రులు బెంగాల్ సువేందు అధికారి, తమిళనాడు సి. జోసెఫ్ విజయ్, కర్ణాటక డి.కె. శివకుమార్, వీడీ సతీశన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు..

వాస్తవ తెలంగాణ

### మానవాభివృద్ధికి నిర్దేశించిన నాలుగు ముఖ్య స్తంభాలు

కాగా, భారతదేశాన్ని 2047 నాటికి సర్వతోముఖాభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా సమగ్ర మానవాభివృద్ధి అనే థీమ్‌ను ఎంచుకున్నారు. దేశ ప్రగతిని వేగవంతం చేయడానికి ఈ సమావేశంలో నాలుగు ప్రధానమైన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. భవిష్యత్తు కాలానికి అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంచడం, స్థానిక ఉపాధి వ్యవస్థాపకత ఆధారిత వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహించడం, దేశ ప్రజల ఆరోగ్యంపోషకాహారం సంక్షేమంపై శ్రద్ధ పెట్టడం, చివరగా సమాజంలో అందరికీ సమానత్వం గౌరవాన్ని అందించడం వంటి అంశాలను ఈ నాలుగు స్తంభాలుగా పేర్కొన్నారు. దీనితో పాటు పాఠశాల విద్య, ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై కూడా సుదీర్ఘంగా చర్చిస్తున్నారు

### ముఖ్యమంత్రుల ప్రసంగాలకు ఆన్-స్క్రీన్ టైమర్ నిఘా

ఈ సమావేశంలో ఒక ఆసక్తికరమైన నిబంధనను తీసుకువచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్యమంత్రులు తమ రాష్ట్ర సమస్యలు, సూచనలను వివరించడానికి కేవలం 7 నిమిషాల సమయాన్ని మాత్రమే కేటాయించారు. ఈ సమయాన్ని పర్యవేక్షించడానికి పెద్ద స్క్రీన్లపై టైమర్‌ను ఏర్పాటు చేశారు. ఎవరైనా ముఖ్యమంత్రి పెద్ద పెద్ద ప్రసంగ పత్రాలు తీసుకువస్తే, వాటిని చదవడానికి సమయం సరిపోకపోతే, ఆ పత్రాలను ఆటోమేటిక్‌గా చదివినట్లుగా భావించి రికార్డుల్లోకి తీసుకుంటారు. అలాగే పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా గవర్నెన్స్ వాడకాన్ని పెంచాలని ప్రధాని రాష్ట్రాలకు సూచించారు.

### పాఠశాలల్లో అంగన్‌వాడీల విలీనం

చిన్నపిల్లల ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల ప్రాంగణంలోకి మార్చే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటికే దేశవ్యాప్తంగా 2.9 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోనే నడుస్తున్నాయి. వీటికి అదనంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 30 వేల కొత్త కేంద్రాలను అనుసంధానించారు. అంగన్‌వాడీల మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రారంభించిన పంఖుడి పోర్టల్ ద్వారా ఎన్జీఓలు, ఎన్నారైలు, కార్పొరేట్ సంస్థల నుంచి భారీగా సాయం అందుతోందని, ఇప్పటికే 70 వేల కేంద్రాలకు సీఎస్ఆర్ నిధుల మద్దతు లభించిందని అధికారులు వెల్లడించారు.

### దేశంలో గణనీయంగా తగ్గిన బాలల కుపోషణం

గడిచిన కొన్ని నెలల్లో చిన్నపిల్లల్లో పోషకాహార లోపం రేటు దేశంలో గణనీయంగా తగ్గిందని నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రశంసించింది. దీని ప్రకారం పిల్లల్లో ఎదుగుదల లోపం 2.92 శాతం నుంచి 29.73 శాతానికి పడిపోయింది. అలాగే తక్కువ బరువు ఉండే పిల్లల శాతం 14.03 నుంచి 12.23 శాతానికి, తీవ్ర పోషకాహార లోపం 4.81 శాతం నుంచి 4.07 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన 19,500 పోషణ్ వాటికలు, ప్రాంతాల వారీగా అమలు చేసిన ప్రత్యేక పోషకాహార పథకాల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు.

### పోషణ్ ట్రాకర్‌తో డిజిటల్ హెల్త్ ఐడీల అనుసంధానం

ఆరోగ్య రంగాన్ని డిజిటలైజ్ చేసే ప్రక్రియలో భాగంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఐడీలు, విద్యార్థుల అపార్ ఐడీలను అంగన్‌వాడీల పోషణ్ ట్రాకర్ వ్యవస్థతో విజయవంతంగా అనుసంధానించారు. ప్రస్తుతం 42.8 శాతం మంది లబ్ధిదారులకు ఆభా ఐడీలు, 28.6 శాతం మందికి అపార్ ఐడీలు క్రియేట్ అయ్యాయి. అలాగే వెనుకబడిన గిరిజన తెగల కోసం ఉద్దేశించిన పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన 2,498 అంగన్‌వాడీ కేంద్రాలలో ఇప్పటికే 2,486 కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నాయని, మిగిలిన భవనాల నిర్మాణం వేగంగా సాగుతోందని నీతి ఆయోగ్ భేటీలో చర్చించారు.

